తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం   సూర్యాపేట   యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం


05 సెప్టెంబర్ 2025

పేజీలు : 8




Follow :










# ఇందిరమ్మ ఇల్లే పేదవాడికి ఇంద్రభవనం

- పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం
- పినపాక నియోజక వర్గం లో 6 వేల ఇండ్లు మంజూరు
- సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**మణుగూరు, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** పేదవాడిగా పుట్టడం శాపం కాదు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంతింటిలో దీపం పెట్టుకునే రోజులొచ్చాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సమితి సింగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టా మంజూరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు... ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యపడింది. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రత్యేక ఆప్ తయారుచేసి అధికారుల సహాయ సహకారాలతో పకడ్బందీగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. నిజమైన అర్హులకు ఈ పథకం ఉపయోగపడాలని తపనతో ఈ యాప్ నిర్మించి ఎవ్వరూ వేలెత్తి చూపకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి తయారు చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 4 .50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది వీటికి అయ్యే ఖర్చు రూ. 22 వేల 500 కోట్లు ఎన్ని అప్పులున్న ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి పేదలకు సొంతింటి కల నెరవేర్చటంలో వెనకంజ వేయకుండా ఇవాళ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తోంది. పినపాక నియోజకవర్గంలో 3,500 ఇల్లు మంజూరయ్యాయి ఆ తర్వాత 1000 ఇండ్లు చేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో బూర్గంపాడు మండలంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నీ ఎనిమిది వందల మంది మహిళలు కలిసి మాకు ఇందిరమ్మ ఇళ్లు కావాలని కోరగా అదనంగా మరో 1500 ఇళ్లు మంజూరు చేసారు. అనగా 6 వేల ఇళ్లు ఒక్కొక్క ఇంటికి రూ. 5 లక్షలు చొప్పున రూ 300 కోట్లు ఖర్చు అవుతోంది. మణుగూరు. మండలంలో 14 గ్రామపంచాయతీలతో పాటు మున్సిపాలిటీ లో 686 ఇల్లు మొదట విడతలో మంజూరయ్యాయనీ అన్నారు.

మిగతా 2లో

సీఎం రేవంత్ రెడ్డి

# పర్యటన సక్సెస్

## ఎమ్మెల్యే జారే పై పెరిగిన బాధ్యత



**చంద్రుగొండ,ఆగస్టు 4(జనంసాక్షి):** అంచనాలకు మించి జనం ఇసుకేస్తే రాలని జన ప్రభంజనం సీఎం రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటన విజయవంతం కావడంతో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై మరింత బాధ్యత పెరిగిందనే చెప్పవచ్చు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఆద్యంతం ఎమ్మెల్యే జారెను అంటిపెట్టుకొని పలు సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు నడుస్తూ అశ్వరావుపేట నియోజకవర్గం తీర్చిదిద్దటంలో కావలసిన వనరులను అడుగుతూ సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో పడిన తీరు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఒకపక్క రాష్ట్రంలోనే మొట్టమొదటి గ్రామంగా బెండలపాడు గుర్తింపు పొంది నేడు సీఎం రాకకు కారణం అవగా దాని వెనక రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే జారి ఆదినారాయణ పర్యవేక్షణ పట్టుదల కారణంగా తెలుస్తుంది. సభలో అటు సీఎం రేవంత్ రెడ్డి ఇటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి కూడా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను అతను చేసిన కృషిని అభినందించటం జరిగింది. ఇది ఒకింత బాధ్యతను పెంచింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింతగా కష్టపడి అత్యధికంగా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గెలిపించుకుంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో మరింతగా జారే ఆదినారాయణ పడే అవకాశం ఉంది. ఆ దిశగా కృషి చేస్తే అశ్వరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించడానికి అవకాశం దొరుకుతుంది.

## గణేష్ నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- విగ్రహాల వాహనాలు మద్యం మత్తులో ఉంటే అనుమతించేది లేదు
- ప్రార్థనా మత స్థలాల వద్ద ఊరేగింపులను ఆపకూడదు
- ఇతరుల మనోభావాలను రెచ్చగొడితే కఠిన చర్యలు
- కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** వినాయక చవితి నవరాత్రి వేడుకలు వాడ వాడల ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తులు ఇంటింటా గణ నాధుడిని ప్రతిష్టించి కుటుంబ సభ్యులంతా భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకున్నారు పార్వతి తనయుడికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించారు.

మిగతా 3లో

## యూరియా కోసం రైతుల ఇక్కట్లు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై దుమ్మెత్తి పోస్తున్న రైతన్నలు
- సామాన్య రైతుల పైననా మీ ప్రతాపం
- క్యూ లైన్ లో సొమ్మసిల్లీ పడిపోయిన వృద్ధ మహిళ రైతు



3

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- ముగిసిన అండర్ 14 అండర్ 17 మండల స్థాయి క్రీడలు
- కబడ్డీ, కోకో, క్రీడలు ఆడుతున్న బాలికలు



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి ) :** మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో అండర్ 14 అండర్ 17 మండల స్థాయి కబడ్డీ, కోకో, క్రీడలు ముగిశాయి. గత రెండు రోజుల నుండి మండలంలోని వివిధ పాఠశాలల క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని, తమ ప్రతిభను చాటారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మండల నోడల్ అధికారి వస్త్రం నాయక్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కోడి లింగయ్య అన్నారు. మండల స్థాయి లో విజేతలుగా నిలిచిన క్రీడా జట్టును జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. జి హెచ్ ఎం పూర్ణచంద్రరావు, అంజయ్య, పీఈటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# డి..వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా చింతల.రమేష్ ఎన్నిక..

## చిమ్మపూడి గ్రామం నుండి ఎస్.ఎఫ్.ఐ,డి..వై.ఎఫ్.ఐ రాష్ట్ర నేతగా గుర్తింపు..

**ఖమ్మం, (జనంసాక్షి):**
చిన్నతనం నుండే కమ్యూనిస్ట్ భావాలతో,వల్ల నాన్న చూపించిన ఎర్రజెండా స్ఫూర్తితో పెరిగి పదవ తరగతిలోనే 2007లో ఎస్.ఎఫ్.ఐ తో పరిచయం ఏర్పడి ఇంటర్మీడియట్ ఖమ్మంలోని శారద ఎయిడెడ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆగడాలకు వ్యతిరేకంగా గళం ఇప్పి ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పోరాడి 2008 నుండి 2010 వరకు ఎస్.ఎఫ్.ఐ కళాశాల అధ్యక్షుడిగా, కార్యదర్శిగా తన ఉద్యమ ప్రస్థానం ప్రారంభించి 2010 నుండి 2014 వరకు చారిత్రాత్మక విద్యార్థి ఉద్యమాల గడ్డ ఎస్.ఆర్& బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఎస్.ఎఫ్.ఐ కళాశాల కమిటీ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా,ఫోర్త్ జోన్(నేటి హవేలీ కొంత ప్రాంతం)కార్యదర్శిగా తర్వాత ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా 2014 వరకు 2016 వరకు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా 2016లో జిల్లాల విభజన సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా తర్వాత కార్యదర్శిగా 2020 వరకు సుదీర్ఘకాలం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి ఆటుపోట్లను ఎదుర్కొని ఎస్.ఎఫ్.ఐ సంఘాన్ని ఒక బలమైన విద్యార్థి సంఘంగా నిర్మించాడు.ప్రజాతంత్ర ఉద్యమ అవసరాల రీత్యా 2020 లో యువజన సంఘం డి.వై.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా, తర్వాత రాష్ట్ర కమిటీ సభ్యుడిగా 2025 వరకు పనిచేసి ఆగస్టు 31న డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.2010 నుండి 2025 నేటికి సి.పి.యం పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా కొనసాగుతున్నాడు. డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా చింతల.రమేష్ కి రాష్ట్ర, జిల్లా,మండల,గ్రామంలో అనేక మంది సహ చరులు, విద్యార్థులు,యువకులు, శ్రేయో భిలాషులు,అభిమానులుబంధుమిత్రులు,శుభాకాం క్షలు, అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**నిర్బంధాలు-**
ఎస్.ఎఫ్.ఐ విద్యార్థియ ఉద్యమంలో 2014 లో ఎస్.ఆర్%డ%బి.జి.యన్.ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థి సంఘాల వాల్ రైటింగ్ వ్రాసే గొడవలో తనతో పాటు అరుగురిపై అక్రమంగా మోపిన హత్యాయత్నం కేసును ఎదుర్కొని 32 రోజుల పాటు ఖమ్మం సబ్ జైలులో జైలు జీవితం గడిపాడు. విద్యార్థి ఉద్యమాలు,పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో ఒక అక్రమ,అవినీతికి పాల్పడిన వార్డెన్ పెట్టిన,పోలీసులు పలు పెట్టిన అక్రమ కేసులలో మరో 10 రోజులపాటు జైలు జీవితం గడిపాడు,మొత్తం 42 రోజులు జైలు జీవితం గడిపాడు.ఇలా మొత్తం విద్యార్థి, యువజన,ప్రజా ఉద్యమాలలో చింతల.రమేష్ పై నేటికి సుమారు 30 అక్రమ కేసులు మోపబడి కొటివేయగా,నేటికి 4 అక్రమ కేసులు కొనసాగుతున్నాయి.

**విద్యా అర్హత:**
చింతల.రమేష్ ఎస్.ఎఫ్.ఐ నినాదం అధ్యయనం,పోరాటం చదువుతూ పోరాడు-చదువుకై పోరాడు నినాదంతో ముందుకు వెళ్తూ ఒక వైపు ఉద్యమాలు,పోరాటాలతో పాటు



మరోవైపు తన చదువుని కొనసాగించి ఉన్నత విద్యావంతుడిగా ఎదిగాడు.ఒకటి నుండి పదవ తరగతి వరకు చిమ్మపూడి హై స్కూల్ లోనే చదివి,ఇంటర్ యం.పి.సి గ్రూప్ ఖమ్మంలోని శారద ఎయిడెడ్ కళాశాలలో పూర్తి చేసి,డిగ్రీ ఎస్.ఆర్-బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ కళాశాలలో బి.ఏ పూర్తి చేసి,పీజీ ప్రభుత్వ యూనివర్సిటీ పిజీ కళాశాలలో యం. ఏ పొలిటికల్ సైన్స్ చదివి,బి.ఈ.డి పొన్నెకల్లు అనిబిసెంట్ కళాశాలలో పూర్తి చేసి ఉద్యమాలు,పోరాటాలతో పాటుగా ఉన్నత చదువులను అభ్యసించాడు. ఈ సందర్భంగా మీడియాతో డి..వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చింతల. రమేష్ మాట్లాడుతూ యువకుల, విద్యార్థుల, ప్రజా సమస్యలపై భవిష్యత్ సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతున్నమని, డి..వై.ఎఫ్.ఐ మహాసభల జయప్రదానికై సహకరించిన ప్రతి ఒక్కరూ, అహర్నిశల కృషి చేసిన కార్యకర్తలకు ,అలాగే తనకు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ఆయన ధన్యవాదాలు,అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లే పేదవాడికి ఇంద్రభవనం

**సమర్థవంతంగా పథకాల అమలు:**
పేదవాడికి ఉండటానికి ఇందిరమ్మ ఇల్లు రూ.500 కే వంటగ్యాస్, 200 యూనిట్లు ఉచిత కరెంటు, తినటానికి సన్న బియ్యం కుటుంబ సభ్యులకు కొత్త రేషన్ కార్డులు, రైతులకు రైతు బీమా రైతు భరోసా రైతు బంధు, మహిళలకు వడ్డీ లేని రుణాలు కొడుకు లేదా కూతురు ఇంటికి వెళ్లాలన్న ఉచిత బస్సు సౌకర్యం. ఏదైనా జబ్బు చేస్తే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం,యువతకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇంతకంటే ఒక పేదవాడికి ఇంకేం కావాలి నిరంతరం పేద ప్రజల కోసం సేవ చేసే ప్రజా ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.మాటల్లో కాదు చేతల్లో చేసి చూపించిన ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకునే అవకాశం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారన్నారు.

**మహిళకు చేయూత:**
మహిళలు ఆర్థికంగా వృద్ధి చెంది స్వశక్తితో జీవించాలని దాని అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందించి మహిళలను మహారాణులు చేయాలని ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోంది,ఒక ఇంట్లో ఆర్థిక పరిస్థితులు ఎక్కువగా మహిళలకే తెలుస్తోంది. దానికి అనుగుణంగా డ్వాక్రా ద్వారా ఎంతోమంది మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. శ్రీ శక్తి క్యాంటీన్ సోలార్ కుట్టు మిషన్ వాటన్నిటిని సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా మహిళలు ఎదగాలని అన్నారు. మణుగూరు మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్ ఎంపీడీవో టి శ్రీనివాసరావు ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ సంతోష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, మహిళా అధ్యక్షులు కూరపాటి సౌజన్య, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేష్, మహిళా నాయకులు, పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# టేకులపల్లి మోడల్ స్కూల్లో మోటివేషనల్ ప్రోగ్రాం

పెనుబల్లి,సెప్టెంబర్ 4(జనం సాక్షి )పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ లోగురువారం సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టరాగమయి, ఇన్స్పైర్%డ% ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో డి.రంజిత్, యు.శ్రీరామ్, డి. సుధాకర్లు విద్యార్థులకు గోల్ సెట్టింగ్,సంస్కారం పై మోటివేషనల్ కార్యక్రమం నిర్వహించారు,సమాజంలో గౌరవం,గుర్తింపు రావాలంటే ఏ ఏ లక్షణాలతో ఎలా మైండ్ ను ప్రోగ్రామింగ్ చేయాలో చక్కగా వివరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూపస్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

## క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు

## సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**కల్లూరు సెప్టెంబర్ 04 (జనంసాక్షి)**
నిరుపేద విద్యార్థులు చదువులో వెనకబడకుండా ఉన్నతంగా రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయ దయానంద్ స్పష్టం చేశారు. . గురువారం కల్లూరు ఎన్ఎస్పీ క్యాంపస్ ఆవరణలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఇన్స్పైర్ ఇగ్నేవేట్ అవేర్నెస్ ప్రోగ్రాం కళాశాల ప్రిన్సిపల్ పి.కనకదుర్గ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతస్థానంలో చూడాలని ఎన్నో ఆశలతో చదివిస్తారని, వారి ఆశలను వమ్ము చేయకుండా కెరీర్ పై అవగాహన పెంచుకొని ఉన్నత స్థానాలకు చేరుకో వాలని కోరారు. చిరుప్రాయం లో విద్య పట్ల పూర్తి అవగాహనతో క్రమశిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్, అలవర్చుకుంటే భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణించడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఇన్స్పైరింగ్ ఇగ్నైట్ కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు .విద్యార్థినిలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలన్నారు. నేటి సమాజంలో విద్య ఎంతో ప్రాముఖ్యత కలిగిందని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు కొనసాగాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రమశిక్షణతో ప్రణాళికా ప్రకారం విద్యను అభ్యసించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ ఆధ్వర్యంలో పాఠశాలలోని సమస్యలు బాత్రూములు కొరత వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, కోతులు బెడద ఎక్కువగా ఉందని సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో కోతుల బెడద నివారించడానికి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో గత సంవత్సరం సాధించిన ఫలితాలతో ప్రభుత్వం నుండి బెస్ట్ అవార్డు అందుకున్నందుకు ప్రిన్సిపాల్ ని ఉపాధ్యాయునియాలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎంఈఓ ప్రత్తిపాటి నివేదిత, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై డి హరిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఆళ్లకుంట నరసింహారావు, కె.వి.ఆర్, మర్సకట్ల బాలరాజు, జంగం నరసింహారావు, ఉబ్బన రాంబాబు, బైర్లకాంతారావుఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



ఎక్కడికక్కడ లంబోదరుడి ప్రతిమలు భారీ స్థాయిలో వెలిశాయి. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఊరూరా వాడవాడలా ఆధ్యాత్మిక శోభ కుల మతాలకు అతీతంగా వెల్లివిరిసింది. మహాగణపతి గంగమ్మ ఒడికి చేరువైన వేళ కొండమల్లేపల్లి సర్కిల్ వ్యాప్తంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా సాగాలని ఎక్కడైనా ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే చాలా కఠినంగా వ్యవహరిస్తామని సిఐ నవీన్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి కావలిసిన అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజేలు పూర్తిగా నిషేధం అని నిమజ్జన యాత్రలు డీజేలకు బదులు చిన్న చిన్న బాక్సులు పెట్టుకొని భక్తి పరవశంతో నిమజ్జన శోభా యాత్రలు నిర్వహించుకోవాలన్నారు. ఊరేగింపు సమయంలో ఎవరూ మద్యం సేవించకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శోభాయాత్ర నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేయాల్సిన సమయం ఇప్పటికే కేటాయించామని ఆ సమయంలోపు నిమజ్జనం పూర్తి చేసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జన సమయంలో చిన్నపిల్లలు మహిళలు వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. బంగారం విలువైన వస్తువులు వ్యక్తిగత సామాన్లను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. నిమజ్జన వాహనాలలో ముత్తు పదార్థాలు, పటాకులు పూర్తిగా నిషేధం అన్నారు. ఎక్కడైనా ఏదైనా అవాంఛనియ సంఘటన జరిగితే పోలీసులు వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నిమజ్జనం ప్రక్రియ ముగిసేంతవరకూ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, పీస్ కమిటీల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందరం కలిసి వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూద్దామన్నారు. నిమజ్జనం సమయంలో ఏదైనా విషయం అత్యవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్, డయల్ 100, 112 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సమయాలలో పోలీస్, ప్రభుత్వ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులతో వాదనలు చేయకూడదన్నారు. విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్న వారిని అనుమతించేది లేదని ఈ విషయాన్ని ఉత్సవ కమిటీలు గమనించాలన్నారు. రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మతస్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడం వంటివి చేయకూడదని హెచ్చరించారు. కన్నుల పండుగగా గణేష్ నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఎవరు కూడా ఇతర భక్తులకు గాని సామాన్య ప్రజానీకానికి గానీ ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించకూడదని చెప్పారు. ప్రతి విగ్రహం ఉదయమే బయలు దేరాలని వాహనాలపై పరిమితికి మించి వెళ్ళకూడదన్నారు. ఊరేగింపు సమయంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలని నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లేటప్పుడు రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూడన్నారు. వాహనాలకు తగిన దారి ఉండేలా ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులందరూ శాంతియుతంగా నిమజ్జనం పూర్తి చేసుకోవాలని సిఐ నవీన్ కుమార్ పేర్కొన్నారు.



## యూరియా కోసం రైతుల ఇక్కట్లు

**మునుగోడు సెప్టెంబర్ 04 (జనంసాక్షి):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నలను చిన్నచూపు చూస్తున్నారని మునుగోడు మండల కేంద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్లో రైతులు దుమ్మెత్తి పోస్తున్న వైనం. సామాన్య రైతుల పైన కాదు చేతనైతే సరిపడా రైతులకు యూరియా పంపిణీ చేయాలని మండల వ్యాప్తంగా రైతులు కోరారు.యూరియా కోసం క్యూ లైన్ లో తెల్లవారుజామున సుమారు ఐదు గంటల నుండి మొదలుకొని మధ్యాహ్నం రెండు గంటల వరకు నిలబడి సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధ మహిళ రైతు,ఐనా కనికరం చూపని అధికారులు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన సేవ ఎంతో అభినందనీయమని, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పడుతున్న కష్టాలనిచూస్తూ పట్టించుకోవడంలేదని,ప్రభుత్వ పనితీరుపై అన్యాయాన్ని చూస్తూ ఊరుకోమని తగిన శాస్తి చేస్తామని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.రెండు బస్తాల యూరియా కోసం ఎన్ని ఇక్కట్లు పడాలని,రైతులకు షరతులపై యూరియాని ఇస్తున్నారని, వ్యవసాయ శాఖ అధికారులు ఆధార్ కార్డు పై క్యూ లైన్ లో నిలబడమని,మరొక ప్రక్క టోకన్ రూపంలో కాగితంపై నెంబర్ వేసి మోసం చేస్తున్నారని,ఇలాగే చూస్తూ ఉంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు, సంబంధిత అధికారులకు రాబోయే కాలంలో కచ్చితంగా మా రైతుల సత్తా ఏమిటో చూపిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

### ప్రజల ఆరోగ్యానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07. (జనంసాక్షి):**



మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సౌజన్యంతో, ఆయన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ గారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆదివారం నాడు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరం ద్వారా పేద ప్రజలకు కంటి సమస్యలపై నిపుణుల వైద్య సేవలు, అవసరమైన వారికి కళ్ల అద్దాలు, అవసరమైతే శస్త్రచికిత్సలు కూడా అందించబడతాయి. ఈ కార్యక్రమం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఒక గొప్ప అడుగు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిమిర్యాల మాజీ సర్పంచ్ శ్రీ దోనూరు జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.మునుగోడు ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యత. ఈ శిబిరం ద్వారా ఎంతోమంది కంటి వెలుగు పొందుతున్నారు. ప్రజల తరఫున శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు దోనూరి జైపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను కోరుచున్నాము.



## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**కోదాడ, సెప్టెంబర్ 4(జనంసాక్షి):**
కోదాడ పట్టణంలో ఉత్తమ్ పద్మావతి నగర్ నందు ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బిల్డర్ కొండా రాంబాబు పాల్గొని స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం శివాజీ యూత్ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొండ రాంబాబును శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం గణేష్ మండపం వద్ద సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులను పలువురును అభినందించారు ఇట్టి కార్యక్రమంలో మండవ ప్రసన్నకుమార్ హనుమాన్ యూత్ సభ్యులు వెన్నా సీతారామ్, కాసాని నాగేశ్వర్ రావు , కట్టె కోల గోవింద్, గుండు అంజి, వేణు ,వీరేంద్ర వర్మ గురవయ్య సతీష్ శివాజీ యూత్ సభ్యులు సుధర్శన్ సందీప్ శ్రీరామ్ నికిల్ సుధాకర్ శ్రీధర్ హేమంత్ జశ్వంత్ కిరణ్ పాల్గొన్నారు.



## అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే ఆపాలి : సిపిఎం

**నిడమనూరు జనంసాక్షి:**
మండలంలోని మారుతివారి గూడెం గ్రామంలో సర్వేనెంబర్ 840లో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతుందని, యదేచ్ఛగా అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ సభ్యులతో బృందంగా కలిసి వెళ్లి తవ్వకాలను పరిశీలించమ్మన్నారు. చోట, మోటా స్థానిక అధికార పార్టీ నాయకులు ఎదేచ్ఛగా ప్రభుత్వ భూములలో మట్టి తవ్వకాలు జరిపి, అనధికారికంగా, మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. రోజుల తరబడి అక్రమంగా మట్టి తరలించకపోతున్న రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని, ముడుపుల మత్తులో జోగుతున్నారని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇష్టారాజ్యంగా అక్రమంగా మట్టి తరలించుకుపోతున్న మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ భూములను, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని, భూ ఆక్రమణలను అడ్డుకొని, అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన వారిపైచర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, తోటపల్లి బాల నారాయణ లంకలపల్లి పరిపూర్ణాచారి, రామ్ మల్లయ్య, సలికంటి పెద్దులు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని 46వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దంతాల సాయి నవీన్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గణపతి నవరాత్రుల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయ మని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతాల వీరయ్య, నాగుల వాసు, అన్నదాన దాతలు ఆరే అంజిరెడ్డి లత, కమిటీ సభ్యులు ఆరె భరత్, పిశిక విశాల్, పిశిక రఘు, మహేష్, బన్నీ, రేవంత్, సాయి, సాత్విక్, విగ్నేష్, అభి, ధన్వీర్, సంజయ్, నవీన్, భాస్కర్, జీడిమెట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి



## గణనాథుడికి బి ఆర్ ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు

### పుచ్చకాయలగూడెంలో అన్నదానం

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 04 (జనంసాక్షి):**
గణనాథుని ఆశీస్సులతో గ్రామ, మండల ప్రజ లందరు సుఖసంతోషాలతో జీవించి , రైతుల పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని వినాయకునికి మొక్కుకున్నట్లు భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడుపాలుట్ల.బాబయ్యఅన్నారు.గురువారం మాడ్గులపల్లి మండలంలోని పుచ్చకాయల గూడెం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిత్యతండ గ్రామపంచాయతీ తాజా మాజీ ఉపసర్పంచ్ రాయారపు వెంకన్న-ఉమా దంపతుల సహకారం తో ఏర్పాటుచేసిన అన్నదాన, ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు.అన్నదాన ప్రసాద వితరణలో భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తోపుచర్ల బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి,సిత్యతండ గ్రామపంచాయతీ తాజా మాజీ వార్డు సభ్యుడు మాడ్గుల చుక్కయ్య, తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## హాలియా మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి

**హాలియా సెప్టెంబర్ 4 జనంసాక్షి**
హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో “వీధి కుక్కల నియంత్రణ మరియు రేబిస్ వ్యాధిపై గురువారం నాడు అవగాహన కార్యక్రమం” నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గౌరవ మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. రామదుర్గారెడ్డి గారు పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పౌరులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
గుంపులుగా తిరిగే కుక్కలు ప్రమాదకరమై ఉండే అవకాశం ఉండేందున ఒంటరిగా వెళ్లకూడదని, ఇంట్లో పెంచే కుక్కలను నిర్లక్ష్యంగా బయటకు వదిలిపెట్టకుండా యజమాని పర్యవేక్షణలోనే బయటకు తీసుకువెళ్ళాలని తెలిపారు.
అదనంగా ఆయన మాట్లాడుతూ, రేబిస్ వ్యాధి ప్రాణాంతకమని, వీధి కుక్కల నుండి ఈ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉంటాయని, కాబట్టి కుక్క కాటు జరిగిన పక్షంలో 24 గంటలలోపు తప్పనిసరిగా రేబిస్ ఇంజెక్షన్



వేయించుకోవాలని సూచించారు. పట్టణంలో శు నకాల నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేసేందుకు మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , స్కూల్ ప్రిన్సిపాల్ గారు స్కూల్ టీచింగ్ స్టాఫ్ మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్, రవికుమార్ ,మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.
విద్యార్థులకు రేబిస్ వ్యాధి నివారణ చర్యలు, శు నకాల నియంత్రణ పద్ధతులు, పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది. మున్సిపల్ కమిషనర్ గారు ఈ సందర్భంగా విద్యార్థులను వీధిలో తిరిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## అన్నదానం మహా పుణ్యకార్యం



**కోదాడ, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు కోదాడ పట్టణంలోని మదర్ థెరీసా యూత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎడవల్లి బాల్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ లు హాజరై వినాయకుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారత దేశ సంస్కృతిలో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ పండితులు, విష్ణుబొట్లహరిప్రసాద్ శర్మ యూత్ అధ్యక్షులు చలిగంటి ప్రసాద్ బాలేబోయిన శ్రీనివాస్ చలిగంటి మురళి కొలిపాక రాజేష్ బాడిష రమేష్ సత్తార్ తో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

### కాంగ్రెస్ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి

### గల్లీ బాయ్స్ యూత్ వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం

రామన్నపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):
అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని కాంగ్రెస్ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో గల్లీ యూత్ ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు గణపయ్య ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. పూజల అనంతరం కందిమల్ల ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల మల్లేష్, నోముల స్వామి, నోముల యాదగిరి, ముత్యాల శివ, యూత్ సభ్యులు నోముల గణేష్, నోముల మత్యగిరి,చిప్పపల్లి మధు, మస్కు అజయ్ గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## దివ్య బాల విద్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా ఫౌండర్ కాటరాజు

**భువనగిరి రూరల్, సెప్టెంబర్ 4(జనంసాక్షి)**
స్థానిక దివ్య బాల విద్యాలయం లో స్వపరిపాలన మరియు గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాఠశాల ఫౌండర్ ఫాదర్ కాటరాజులు హాజరైన నేటి విద్యార్థులు రేపటి సమాజానికి ఉత్తమమైన పౌరులుగా క్రమశిక్షణ అవసరమని చెప్పారు. కరస్పాండెంట్ చిన్నప్ప మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు తరగతి గదిలోని టీచర్లపై ఆధారపడుతుందని అన్నారు. ప్రిన్సిపల్ సౌజన్య మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులలో ఉపాధ్యాయ వృత్తి ఎన్నో సవాళ్లతో కూడినదనే విషయం తెలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా హాజరైన వందనభాయి, డి ఈ ఓ గా తనుశ్రీ ఎంఈఓ గా దీపక్ రెడ్డి ఫాదర్గా ఆంటోనీ కరస్పాండెంట్ గా వసంత్ ప్రిన్సిపల్ గా అశ్వీత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గా నిర్వహించడం జరిగింది.

### చందన స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 04 : (జనంసాక్షి):**



పట్టణ కేంద్రంలోని చందన స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. స్వప్న, పద్మ, జి. స్వప్న, అర్చన, కవిత, జగదీశ్వరి, దీప, లావణ్య, ఉషారాణి, తేజశ్రీ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బెజవాడ వెంకటేశ్వర్లు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గాజులరామారంలో గత నెలలో జరిగిన సీపీఐ రాష్ట్ర నాలుగోవ మహాసభలో తనను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సూర్యాపేట సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో అతి సామాన్య కుటుంబంలో జన్మించిన తాను తాళ్లూరి భద్రయ్య, దొడ్డ నరసయ్య, దొడ్డ నారాయణరావు, గన్నా చంద్రశేఖర్ స్ఫూర్తితో విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ విధానాలకు ఆకర్షితులై ప్రజానాట్యమండలి, విద్యార్థి, యువజన రంగాలలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాధ్యతలు చేపట్టానని తెలిపారు.చురుకైన కార్యకర్తగా పనిచేసి 2001 నుండి 2012 వరకు చిలుకూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేసి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గా, 2025 జూన్ 8న సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో మూడవసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్లు వివరించారు. కేవలం కమ్యూనిస్టు పార్టీలో మాత్రమే సామాన్య అట్టడుగు వర్గాల వారు నీతి నిజాయితీ పట్టుదలతో ఉద్యమాల్లో పని చేస్తే తప్పనిసరిగా పై నాయకత్వం గుర్తించి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారని తన ఎన్నికే అందుకు నిదర్శనమని చెప్పారు.
తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ బాధ్యతతో మరింత స్ఫూర్తిగా రైతు, కార్మిక, పేద ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను జిల్లా నాయకత్వంతో సమిష్టిగా కృషి చేసి ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.



# కామ్రేడ్ మార్కండేయ ఆశయాలను సాధిద్దాం

❍ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ పగడాల మార్కండేయకు విప్లవ జోహార్లు

❍ సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్




భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి): భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గురువారం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు, విప్లవ యోధుడు కామ్రేడ్ పగడాల మార్కండేయ 6వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. సభకు హాజరైన సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్, మార్కండేయ ఆశయాలను సాధించడం కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, ప్రజలు దృఢంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, అమర వీరుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ.. మార్కండేయ నాటి కమ్యూనిస్టు పార్టీ పిలుపులకు ఎల్లప్పుడూ స్పందించి పోరాటాలలో పాల్గొన్నారని, శత్రు దాడులు, నిర్బంధాల సమయంలో అజ్ఞాతవాసం కూడా గడిపారని తెలిపారు. ఆయన అనుసరించిన పోరాట పంథా, మార్గదర్శకాలు ఇవాల్టి ప్రజా ఉద్యమాలకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకం అయిందని, రాజకీయ ప్రత్యర్థులను నక్సలైట్, మావోయిస్ట్ ముద్ర వేసి టార్గెట్ చేయడం బీజేపీ పాలనలో అలవాటైందని తీవ్రంగా విమర్శించారు. మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టడం, దేశ సంపదను కార్పొరేట్లకు లూటీ చేయడం మోడీ ప్రభుత్వం బహిరంగంగా అమలు చేస్తున్న దోపిడీ విధానమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షులు పద్మశ్రీ సుదర్శన్, ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు పంజాల మురళి, పీవైఎల్ జిల్లా నాయకులు పగడాల శివ, పోతగాని నరసింహ, పగడాల లక్ష్మి, కోట రాజు, కోట సాయి, కోట చరణ్, కోట వాణి తదితరులు పాల్గొన్నారు.

# అడవిని తలపిస్తున్న ప్రయాణికుల ప్రాంగణం

❍ప్రజల ప్రాణాలు ప్రభుత్వానికి పట్టదా?

❍ప్రజా ప్రతినిధులు లేకపోతే,అధికారులు పట్టించుకోరా!

❍చీడపురుగులతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు




మునుగోడు సెప్టెంబర్04(జనం సాక్షి): అడవిని తలపిస్తూ దర్శనమిస్తున్న మునుగోడు మండల కేంద్రంలోనున్న ప్రయాణికుల ప్రాంగణం. నూతనంగా నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణం చుట్టూ పిచ్చి మొక్కలతో, గడ్డితో దట్టంగా పెరిగి అందులోనుండి దోమలు, పాములు,తేళ్లు,రకరకాల చీడపురుగులతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని,ప్రజా ప్రతినిధులు లేకపోతే సంబంధిత అధికారులు పట్టించుకోరా అని,మా ప్రజల ప్రాణాలు ప్రభుత్వానికి పట్టదా,ప్రయాణికుల ప్రాంగణాన్ని శుభ్రం చేయించే నాధుడే కరువయ్యారని కాలనీవాసులతో పాటు, ప్రయాణికులు కూడా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దోమకాటు వలన సీజనల్ వ్యాధులతో పాటు,డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్,రకరకాల జబ్బులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాలనీవాసుల ఆరోగ్య స్థితిగతులను కాపాడమని అధికారులను కోరారు.



# ప్రతి ఒక్కరూ జీవిత నైపుణ్యాలు తెలుసుకోవాలి..



దేవరకొండ,సెప్టెంబర్ 04 (జనం సాక్షి) జీవితం అంటేనే కష్ట సుఖాల కలయిక అని,ప్రతి ఒక్కరి జీవితంలో ఒడిదొడుకులు ఎదురవుతుంటాయని కొన్ని లైఫ్ స్కిల్స్ మన ఎదుగుదలకు ఉపయోగపడతాయని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమావత్ రవి అన్నారు. గురువారం రిలయన్స్ ఫౌండేషన్ మరియు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ తో కలిసి ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ మధు లైఫ్ స్కిల్స్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సి. లింగమయ్య, ఆర్. శివకృష్ణ, యాదయ్య, జగతి ,తదితరులు పాల్గొన్నారు.

# చుక్క రామయ్య గణిత పురస్కార్ అవార్డు అందుకున్న రాజ్ కుమార్



భువనగిరి,సెప్టెంబర్ 4(జనం సాక్షి) హైదరాబాద్ లో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోగల శ్రీనివాస రామానుజన్ హై స్కూల్ డైరెక్టర్ మరియు గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు పొందాల రాజ్ కుమార్ ప్రతి సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షల్లో గణిత విభాగంలో 100% ఉత్తీర్ణతను అందించినందుకు "చుక్క రామయ్య గణిత పురస్కార్" అవార్డును లోక్ సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులు గణితంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం తోటి ఉపాధ్యాయులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ముత్తి రెడ్డి గూడెంలో ప్రభుత్వభూమిని, అనాజిపురంలో ఏటి కాలువను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా డిమాండ్







భువనగిరి సెప్టెంబర్ 4(జనం సాక్షి)

ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పొలం చేసుకుంటున్నా వారి పైన, అనాజిపురం గ్రామంలోని ఏటి కాలువను ఆక్రమించుకున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అక్రమానికి గురైన ప్రభుత్వ భూమిని, అనాజిపురం గ్రామంలోని ఏటి కాలువను పరిశీలన చేసిన అనంతరం భువనగిరి మండల తహశీల్దార్ అంజిరెడ్డి గారికి ప్రభుత్వ భూమిని, ఏటి కాలువను పరిరక్షించాలని, అక్రమ దారుల పైన చర్యలు తీసుకోవాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమి గ్రామంలోని రైతులకు, వృత్తిదారులకు పశువుల, గొర్ల, మేకల మేతకు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలోని మబ్బురాల గుట్ట దగ్గర ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్న పట్టా భూమిని ఒకతను కొనుగోలు చేసి ఆ భూమితో పాటు ప్రభుత్వ భూమిని కూడా తవ్వి పొలాలను అచ్చు కడుతున్నాడని, హద్దురాలను కూడా తొలగించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి ప్రభుత్వ భూమికి హద్దురాళ్ళు నిర్ణయించి, అక్రమ దారులపై చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు. అనాజిపురం గ్రామంలో మొద్దుంపల్లి పాతకత్వ నుండి అనాజిపురం భోజుకుంట మరియు నందనము చెరువులోకి నీళ్లు రావడానికి ఉన్న ఏటి కాలువను కొంతమంది ఆక్రమించుకొని కాలువని పూడ్చినారని అన్నారు. మరోవైపు నక్క బాటలో కాలువ తూము నుండి రైతు పంట పొలాలకు నీళ్లు దగ్గర బోరు వేసి రైతులు తమ పొలాలకు పోకుండా ఇబ్బందుల పాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆ కాలువను పరిశీలన చేసి ఆక్రమ దారుల నుంచి కాల్వ భూమిని తీసుకొని కాలువను వెడల్పు చేసి కాలువ ద్వారా సాగు నీళ్లను అందించాలని, అక్రమంగా వేసిన బోరును పూడ్చాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, మండల నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, అనాజిపురం శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ ,రెండు గ్రామాలకు సంబంధించిన సిపిఎం నాయకులు, రైతులు కడారి కృష్ణ , ఎండి జహంగీర్, ఏదునూరి చంద్రయ్య, నీలం బిక్షపతి, గంగదారి వెంకటేష్, కొండ మహేష్, మెరుగు స్వామి, ఎలగల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పత్తి పంట ధ్వంసం చేసిన ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ నిరసన



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పత్తి పంట ధ్వంసం చేసిన ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల, జిల్లా సమితి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ముసలిమడుగు పంచాయతీ చెరువు సింగారం ఎస్టీ కాలనీలో ఆదివాసీ గిరిజన మహిళ పోడు భూమిలో సాగుచేస్తున్న పత్తి పంటను ఫారెస్టు అధికారులు పీకేసిన సంఘటనపై నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వా వెంకటేశ్వర్లు(లడ్డా), బీకేఎంయూ జిల్లా ఉపాధ్యక్షులు పేరాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ తాటి కాసులమ్మ అనే గిరిజన మహిళ భర్త చనిపోవడంతో ఒంటరి మహిళ, ఐదుగురు పిల్లలతో జీవనం సాగిస్తుందని, 2007లో నాలుగు ఎకరాల పోడు భూమికి అటవీహక్కుల చట్టం ప్రకారం హక్కు కోసం దరఖాస్తు చేసుకోగా 2009లో అటవీహక్కు పత్రం మంజూరైందని, ఎవరూ లేని సమయంలో భూమిలోకి వచ్చి పత్తి పంటను ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టపోయినందుకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అలవాల సీతారామిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి పాండవుల భిక్షం, సిద్దారపు సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు శంకర్రెడ్డి, పుల్లయ్య, రాంబాబు, జనార్ధన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఎం బంజర్ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం



**పెనుబల్లి, సెప్టెంబర్4( జనం సాక్షి )** సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం వి ఎం బంజర్ ఉన్నత పాఠశాలలో పెనుబల్లి మండలం విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంఈఓ ఉపాధ్యాయుల అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి సమాజంలో ఒక గౌరవప్రదమైన హెూదా ఉంటుందని అన్నారు, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నదని అన్నారు,అన్ని రకాల భౌతిక వనరులు, ఆర్థిక వనరులు, మానవ వనరులు వాటిని సద్వినియోగం చేసుకొని మండలంలో విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించాలనిఅన్నారు, అందరూ సమిష్టిగా కృషిచేసి పెనుబల్లి మండలంను ఉన్నత స్థానంలో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో లింగగూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వై శ్రీనివాసరావు, సురేష్ బాబు, వీరస్వామి, డి .శ్రీని, మేకల వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీనివాసరావు పాల్గొంన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం మండలంలో ఉపాధ్యాయ వృత్తిలోఉత్తమ సేవలు అందించిన వివి రామారావు , సరోజని, కృష్ణవేణిన, పుల్లారావు చిన్న రాము ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సన్మానించారు.

# పాములపాడు గ్రామానికి 41 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## ముగ్గు పోసిన అధికారులు, పాల్గొన్న పార్టీ శ్రేణులు



**మాడ్గులపల్లి సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** మండలంలోని పాములపాడు గ్రామానికి మొదటి విడతగా 41 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగింది. గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు అధికారులు స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముగ్గు పోయడం జరిగింది.ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణరెడ్డి తాజామాజీ ఎంపీటీసీ యాతం కళింగరెడ్డి ,మాజీ సర్పంచ్ పోలిశెట్టి ఉపేందర్ ,మాజీ ఎంపీటీసీగుండెపురి లక్ష్మినర్సు , లు మాట్లాడుతూ గత పది ఏళ్లుగా ప్రభుత్వ ఇండ్ల కోసం పేదలుఎదురుచూశారని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటుతోమిర్యాలగూడ శాసనసభ్యుడు శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో పాములపాడు గ్రామానికి 41మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పేదల కళ నెరవేరిందన్నారు. ఇందిరమ్మఇండ్లుమంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇంటినిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సంగీత ,హౌసింగ్ ఏఈ జ్యోతిరెడ్డి ,గ్రామ పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ తో పాటు పాములపహాడ్ కాంగ్రెస్ గ్రామఉపాధ్యక్షులు మంద్ర.గిరి యాదవ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల సతీష్ ,మాజీ అధ్యక్షులు రావు వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మామిడి సైదులు , మండల యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కునుకుంట్ల సైదులు,కోశాధికారిఅంబేద్కర్ , యూత్ అధ్యక్షులు కునుకుంట్ల సతీష్ , ఉపాధ్యక్షులు తీగలశ్రీకాంత్ ,కంకణాల వెంకటరెడ్డి, తోట చంద్రా రెడ్డి ,బొల్లెద్దు కర్ణాకర్ ,తోట శ్రీనివాస్ రెడ్డి , కునుకుంట్ల అంజయ్య ,శేషగాని వెంకన్న ,వర్కాల యాదగిరి ,తీగల దశరథ , ముక్కామల్ల సైదులు ,తోట వెంకటరెడ్డి ,ముక్కామల్ల చందు , జనార్దన్ ,కందిమళ్ల సందీప్ రెడ్డి , సుదీర్ రెడ్డి ,జాను ,చింతచర్ల సతీష్ , కడారి వెంకన్న ,దుర్గం శోభన్ ,కుర్రి నవీన్ , చింతచెర్ల రాకేష్ ,దొమ్మాటి సతీష్, గోలి పుల్లారెడ్డి ,దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

## బిఆర్ఎస్ నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్



**భువనగిరి రూరల్,సెప్టెంబర్ 4 (జనంసాక్షి)** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఓరుగంటి ఈశ్వరయ్య మరియు పల్లెపాటి రవి కుటుంబాలను పరామర్శించి మనో ధైర్యం కల్పిస్తూ తనవంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందజేసారు. డా. ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# పేద ప్రజల కు ఎల్ఓసి అండా

## ఎల్ ఓ సి చెక్ ను అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, సెప్టెంబర్, 4(జనం సాక్షి)

భువనగిరి పట్టణ%శీ% లోని స్థానిక 13 వార్డ్ కు చెందిన దేవకమ్మ కి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 2లక్షల 50వేల రూపాయలు ఎల్ఓసి అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు పేద ప్రజలకు ఎల్ ఓ సి ఇవ్వడం చాలా మంచి కార్యక్రమం అని తెలిపారు. ఈ సందర్బంగా గుర్రాల ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ మాట్లాడు తు గతం లొ కూడ ఎమ్మెల్యే సహకారంతో 2లక్షల 50వేల ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా వార్డ్ ప్రజలు పక్షన ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బోరుబావికి మరమ్మతులు చేయించిన మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్

**గుర్రంపోడు: సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :**గుర్రంపోడ్ మండలం తెరాటి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బంటు వారి గూడెంలో గత వారం రోజుల క్రితం బోరుబావి పాడవడంతో గ్రామస్తులు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్ గురువారం బోరుబావికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చాడు.అదేవిదంగా నిరూపయోగంగా ఉన్న వీధి లైట్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసాడు.ఈ కార్యక్రమంలో గుండెబోయిన రాములు,, బోయిన సైదులు, శ్రీనయ్య, బుయ్య అంజయ్య, పెద్ద వెంకటయ్య, బుయ్య నరేష్, బుయ్య మహేష్, బుయ్య వెంకటయ్య, జింకల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని ఎంఈఓ గురువారావు అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం గురుపూజోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం. టి. సతీష్, ఆరే వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్వేతాబాన్స్, డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపీచంద్, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం

- బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు
- దేవభక్తుని ఆధ్వర్యంలో మహా అన్నదానం





**ఖమ్మం, (జనంసాక్షి) :** అన్నం పరబ్రహ్మస్వరూపమని, ఎదుటివారి కడుపు నింపేందుకు అన్నదానం చేయడం దేవుడు తనకిచ్చిన అదృష్టమని బీఆర్ఎస్ ఖమ్మం నగర యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు అన్నారు. ఖమ్మంలోని 8వ డివిజన్ గోపాలపురం రామాలయం నందు గల వినాయకుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం ఎల్బీనగర్ కొత్త కాలనీ, వైయస్సార్ కాలనీలోని డబల్ బెడ్ రూమ్ ల నందు గల వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమానికి కిషోర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారని, అన్నదాన కార్యక్రమాలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ నవరాత్రుల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా భక్తులు నవరాత్రులను విజయవంతం చేశారని, వారికి అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. అందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడో సురేష్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు కందాల వీరేంద్ర గౌడ్, 8వ డివిజన్ నాయకులు జాలఅభిజిత్, వడ్డానపు శీను,చింతల భాస్కర్, అజ్మీర్ గాంధీ, రామ కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పమ్మి రమేష్, రాము, సతీష్, పాషా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ బాలింత మృతి



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలింత మృతిచెందిన సంఘటన భద్రాచలంలో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన అంజలమూడి సింధు(23) గత మూడు రోజుల క్రితం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేరింది. మూడు రోజుల క్రితం ఆడశిశువుకు జన్మనిచ్చిన సింధు మూడు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఫల్మనరీ ఎంబోలిజం వ్యాప్తిచెందడంతో నోటిలో నురగతో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇసుక లారీ పట్టివేత..

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పోలీసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని గురువారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం....మండల పరిధిలోని పినపాక పట్టీనగర్ సమీపంలో కిన్నెరసాని వాగు నుంచి ఇసుక లోడ్ చేసుకుని వస్తున్న లారీని అందిన సమాచారం మేరకు సీతారామ కెనాల్ సమీపంలో పట్టుకున్నారు. లారీని పోలీసు స్టేషన్ కు తరలించి లారీ డ్రైవర్, యజమానిపై కేసునమోదు చేసినట్లు ఎస్ ఐ మేడా ప్రసాద్ తెలిపారు.

# మహా అన్నదానం





**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 4 (జనంసాక్షి)** అన్నపురెడ్డిపల్లి : వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా రాజాపురం గ్రామం క్రింది రెడ్డి బజార్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 600 మందికి అన్నదాన చేశారు.గణేష్ ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు పూజలు చేస్తూ ప్రతి సంవత్సరం గ్రామస్థులు సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి కుల మతాలకు అతీతంగా పలువురు అన్న ప్రసాదం పెట్టడం జరుగుతుంది అని కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిలుకూరి వెంకటరెడ్డి,హేమంత్ రెడ్డి,కంచు వెంకటేశ్వరావు, సురేష్ రెడ్డి,సత్యం,తిరుపతయ్య,ఉదయ్ కిరణ్,రవి, బండి శ్రీనివాసరెడ్డి,నాగేందర్ రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

### గ్రీన్ భద్రాద్రి సెయింట్ పాల్స్ సంయుక్త ఆధ్వర్యంలో

# పర్యావరణ పరిరక్షణ

- మొక్కలు నాటిన ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో గురువారం స్థానిక అభయాంజనేయ స్వామి పార్కు లో పర్యావరణాన్ని పరిరక్షించే భాగంలో గ్రీన్ భద్రాద్రి, సెయింట్ పాల్స్ విద్యాసంస్థలు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఐటిడిఏ పిఓ బి రాహుల్ చేతుల మీదగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పిఓ మాట్లాడుతూ ఈ పార్క్ నిర్వహణకు సంబంధించి మొక్కలను ప్రతి సంవత్సరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల చారిటీ ద్వారా కడియం నుండి అందించి గ్రీన్ భద్రాద్రి పరిరక్షణలో ముఖ్యమైన భాగస్వామిగా సేవనందిస్తున్న డాక్టర్ కె అబ్రహం ని ప్రత్యేకంగా అభినందిస్తూ విద్యార్థుల్లో పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ సేవ భావాన్ని భావితరాలకు అందించేలా తీర్చిదిద్దిన యాజమాన్యానికి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు లలిత, ఇతర సభ్యులు డా. కే అబ్రహం ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

### బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**భువనగిరి రూరల్, సెప్టెంబర్ 4(జనం సాక్షి)** మండలంలోని అనంతారం గ్రామంలో భజరంగ్ యూత్ అసోసియేషన్ (హనుమాన్ గుడి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి శోభాయాత్రను ప్రారంభించిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భజరంగ్ యూత్ కమిటీ సభ్యులు చింతల వెంకటేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం

- 200 మందికి కంటి ఆపరేషన్లు
- పుష్పగిరి ఆసుపత్రికి పేషెంట్ల తరలింపు



**భద్రాచలం సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్.ఆ సవి అసోసియేషన్ యుఎస్ఏ వార్ల అధ్వర్యంలో 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమైనవి. ఇందులో భాగంగా గురువారం 5వ బ్యాచ్లో భాగంగా 41 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించే కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ భద్రాచలం జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు ప్రోగ్రామ్ చైర్మన్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా కురిచేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కంటి ఆపరేషన్లకు సికింద్రాబాద్ వెళ్తున్న వారు మంచి కంటి చూపుతో తిరిగి రావాలని అభిలషించారు. ఈ శిబిరంలో డా.ఎస్.ఎల్. కాంతారావు, డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ అంధత్వ నివారణ కార్యక్రమం 1984 సంవత్సరంలో శ్రీకురిచేటి వాసరావు తండ్రి కురిచేటి పాండురంగారావు (లేటు) భద్రాచలంలో ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు వేలాది మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్లు లయన్స్ క్లబ్, ఆవోపా ద్వారా నిర్వహించినందుకు వారి సేవలను అభినందించినారు. తండ్రి మార్గంలోనే తనయుడు కురిచేటి శ్రీనివాసరావు సైతం సేవలు అందిస్తున్నారని, మున్ముందు ఎక్కువ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్ సహాయ సహకారాలతో ఈ శిబిరములు నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 600 మంది కంటి ఆపరేషన్లకు ఉన్నారనిఉన్నారని, ప్రతి బ్యాచ్లో 41 మంది చొప్పున 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్ల కొరకు హైదరాబాదులోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించే కార్యక్రమం చేపడు తున్నామని నేడు 5వ బ్యాచ్గా 41 మందిని ఆపరేషన్ నిమిత్తం సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.కాంతారావు, ఐఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్ లయన్. కురిచేటి శ్రీనివాస రావు, ల. వై. సూర్యనారాయణ, ల. కమలా రాజశేఖర్, ల. నక్కా వెంకన్న, ల. యం. సిద్ధారెడ్డి, జి. రాజారెడ్డి, జి. సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహిళలు కుంకుమార్చన పూజలు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శివజ్యోతి నగర్ కాలనీలో గురువారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలలో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రోత్సవాల సమయంలో కుంకుమ పూజ అనేది ఒక మహా ఘట్టం అని గణేష్ మండప నిర్వాహకులు తెలిపారు. శివజ్యోతి నగర్ కాలనిలో రంగురంగుల విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించి మండపంలో కొలువుదీరిన మహాగణపతి విశేష పూజలు అందుకుంటున్నారు. గణేష్ నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుండడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శివజ్యోతి నగర్ గణపయ్యను దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. అనంతరం గణపతికి మహిళలు విశేష పూజలు, కుంకుమార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**మధిర, సెప్టెంబర్ 04 జనంసాక్షి:**
సెప్టెంబర్ 5 మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కుని గురువారం ప్రాథమికోన్నత పాఠశాల ఖమ్మంపాడు లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం జరిపారు. రేపు మిలాద్ -ఉన్- నబీ పబ్లిక్ హాలిడే కావడం వలన ఈ రోజు ఉపాధ్యాయ దినోతవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటివిద్యార్థులకు పాఠ్యాంశా లను బోధించారు. ప్రధానో పాధ్యాయులుగా 7వ తరగతి విద్యార్థి గడసందుల గోపి నిర్వహణలో విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆదర్శలో స్వయంపాలన దినోత్సవం

**చింతకాని, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):**
చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయంపాలన దినోత్సవం గురువారం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయ అవతారం ఎత్తి పాఠాలు బోధించారు. రోజంతా ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శ ప్రాయమని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపుడి కిరణ్ పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యా బోధన చేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**చంద్రుగొండ, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**
అన్నపురెడ్డిపల్లి మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్స్ డే వేడుకలు మండల విద్యాశాఖాధికారి వుండేటి ఆనంద కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలలో పనిచేస్తున్న విశిష్ట ఉపాధ్యాయులను శాలువాలతో, మొమెంటోలు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు. విద్యాశాఖాధికారి ఆనందకుమార్ మాట్లాడుతూ, "అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అనన్యసామాన్యమైనది," అని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర్ మహదేవన్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయులను సన్మానించడం అంటే సమాజాన్ని సన్మానించినట్టే. ఒక్క ఉపాధ్యాయుడే అన్ని వృత్తుల వారిని తయారుచేయగలడు," అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సునందరెడ్డి, ప్రమీల రాణి, వెంకటేశ్వర రావు, బాబూరావు, మోతీలాల్, మీరాసాహెబ్, శ్రీనివాసరావు, సుశీల, రాజ్యలక్ష్మి, శాంతకుమారి, శిరీష, కృష్ణ, వరప్రసాద్, రమేష్, శారద, విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో టీచర్స్ డే వేడుకలు

**ఖమ్మం సెప్టెంబర్ 04 జనంసాక్షి:**
స్థానిక ఖమ్మం బల్లేపల్లి ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ నందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినదని ప్రిన్సిపాల్ కరెస్పాండంట్ రాజారెడ్డి తెలియజేసినారు. అదేవిదంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి వివరిస్తూ, గురువుల పట్ల భక్తిని వివరిస్తూ, ప్రతి స్టూడెంట్ ప్రయోజకుడై ననాడు ప్రతి గురువు గురుదక్షిణ గా భావిస్తారని తెలిపారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీచర్స్, విద్యార్థులుపాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ లో ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం

### ❑ విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ❑ ఘనంగా "టీచర్స్ డే"



**ఖమ్మం సెప్టెంబర్ 4, (జనంసాక్షి):**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో ఒకరోజు ముందుగా టీచర్స్ డే సందర్భంగా ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని తరగతులలో బోధన నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ గా, ఉపాధ్యాయులుగా, సబ్ స్టాఫ్ గా విద్యార్థులే విధులు నిర్వహించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు బోధన నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. చీరకట్టు, పంచ కట్టులు ధరించి తమ బోధన అనుభవాన్ని చూపడం అందర్నీ ఆకర్షించింది. పాఠశాలలోని 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా రోజంతా తరగతులు నిర్వహించారు. తొలుత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కంటే మహోన్నతమైనదని తెలిపారు. శిష్యులను తరతమ భేదాలు లేకుండా ఉన్నత స్థాయిలో రాణించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఎదిగినప్పుడు తొలుత సంబరపడేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. నూతన,ఆధునిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ ఉపాధ్యాయులు నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యను అందిస్తూ దేశ, విదేశాలలో విద్యార్థులు అత్యుత్తమంగా ఎదిగేలా తీర్చిదిద్దుతున్నారని, ఇది కేవలం ఉపాధ్యాయ వృత్తికే సాధ్యమని వివరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకి బహుమతులు ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## త్రివేణి లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, (జనంసాక్షి):**
సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**రామన్నపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య రాహత్ ఖానం మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గురువులను గౌరవించడం మంచి సంప్రదాయమని,అదేవిధంగా మన తొలి



గురువులైనటువంటి తల్లిదండ్రులను కూడా గౌరవించాలని, వారి ఆశయాల కనుగుణంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె చిన్నబాబు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం రవీందర్ రావు, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, అధ్యాపకులు డాక్టర్ కిషన్ డాక్టర్ సునీత, శ్రీమతి అనిత, డాక్టర్ రాచమల్ల శ్రీను కళాశాల పరిపాలన అధికారి గంజి కరుణాకర్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

### చెవిటి వెంకన్న యాదవ్,రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గుడిపాటి సైదులు.. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్






**తుంగతుర్తి, సెప్టెంబర్ 4,(జనంసాక్షి):** భక్తి భావంతోనే ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకొని , ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పలు గణేష్ మండపాల వద్ద ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వెలుగుపల్లి రోడ్డులో గల గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో కేతిరెడ్డి సుజన్యా రెడ్డి, ఆమె కుమార్తెల సహకారంతో ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమా తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించగా, ఫ్రెండ్స్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు స్థానిక ఎస్సై కాంత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉత్సవ కమిటీల సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తూ

### పి వెంకట్ రెడ్డి,దేవరకొండ ఎస్సై

**దేవరకొండ, సెప్టెంబర్ 04 (జనంసాక్షి)**



దేవరకొండ పట్టణంలో ఖిల్లా బజార్ చౌరస్తా, మీనాక్షి సెంటర్,పుర విధులగుండా ఎస్ఐ పి వెంకట్ రెడ్డి గురువారం గణేష్ విగ్రహ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్ట మైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని,నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. విలాద్ ఉన్నబీ, వినాయక నిమజ్జనం కలిసి వస్తున్న నేప?థ్యంలో మతసామరస్యం దెబ్బతినకుండా పకడ్బందీ భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు పోలీసు శాఖ సిబ్బంది బాలు నాయక్, సింహాద్రి,మరియు ఖాజా మోయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జనం సాక్షి @ దేవరకొండ

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**వేములపల్లి సెప్టెంబర్ 04(జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ధ్యేయయమని మిర్యాలగూడ శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ లు గురువారం వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ చౌక ధరల దుకాణం (రేషన్ షాప్) ను శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి , శాసనమండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ లు ప్రారంభించారు.



అనంతరం లబ్ధిదారులకు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ రేషన్ డీలర్లు బాధ్యత యుతం గా సామజిక దృక్పథంతో పనిచేసే ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం ప్రతీ లబ్ది దారుడికి చేరేవిధంగా కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలం లోనే పేద ప్రజల కోసం 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డు లు, సన్నబియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజా ప్రభుత్వంగా పేద ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్, బ్రదర్స్ , శంకర్ నాయక్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి

### సాదం వేణుగోపాలరావు.. కెనరా బ్యాంక్ మేనేజర్

**తుంగతుర్తి సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తుంగతుర్తి కెనరా బ్యాంక్ మేనేజర్ వేణుగోపాల్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో ఉత్తం మార్కులు సాధించిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ డా. అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్షిప్ బాలికలకు అందజేసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంక్ డాక్టర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్షిప్ కింద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ ఇస్తున్నట్లు తెలిపారు ఈ మేరకు 5వ తరగతి ఆరో తరగతి ఏడవ తరగతి లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున 8 9 10 తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): సకల విఘ్నాలను తొలగించే వినాయకుని విగ్రహంను నెలకొల్పి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని 19వ వార్డ్ మాజీ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 19వ వార్డు సిద్ధి వినాయక కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల లత రాంరెడ్డి, దంతాల అలివేలు, సంతోష్, పతాని సైదులు పుష్పలత, సీఐ గోపాలదాసు ప్రభాకర్ ప్రియాంక,గుండు అంజలి సురేష్, దుబ్బాక రేణుక ప్రభాకర్ రెడ్డి, ఆకారపు ఉషారాణి పరిపూర్ణాచారి, సుంకరి సైదమ్మ వెంకన్న, వాంకుడోత్ జ్యోతి, దొంగరి రేణుక సందీప్, సుంకరి మణిదీప్ సందీప్, పల్లా శ్రావణి రమేష్, వేగ్గలం బ్రహ్మాచారి, బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టి తొలగింపు నిర్ణయం హర్షనీయం



కోదాడ, సెప్టెంబర్ 4 (జనం సాక్షి): భారత ప్రభుత్వం అన్ని రకాల వ్యక్తిగత, జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టిని పూర్తిగా తొలగించడం పట్ల ఆల్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అసోసియేషన్ నాయకులు ఎస్ఎస్ శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. జీఎస్టీ తొలగింపుతో పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు అన్ని వర్గాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇన్సూరెన్స్ పై 18 శాతం వరకు జిఎస్టి ఉండడంతో ఎంతోమంది ఇన్సూరెన్స్ పాలసీలు కొనుగోలు చేసేందుకు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించవలసి వచ్చేదని దీనితో చాలావరకు ఇన్సూరెన్స్ పాలసీలు కొనుగోలు చేసేందుకు ప్రజలు వెనకడుగు వేసేవారని ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యతో ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక మంత్రి, జీఎస్టీ మండలి సభ్యులు బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు...

# శెట్టిపాలెంలో వెలువిరిసిన మత సామరస్యం

## వేలంలో రూ.29,900 లకు వినాయక లడ్డు దక్కించుకున్న షేక్ సలీం

**వేములపల్లి సెప్టెంబర్ 04(జనంసాక్షి):** మతసామరస్యానికి ప్రతికగా నిలిచింది వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో చత్రపతి శివాజీ గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పురస్కరించుకొని శెట్టిపాలెం గ్రామంలో చత్రపతి శివాజీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద గురువారం లడ్డు వేలం పాట నిర్వహించారు వినాయకుని లడ్డూ వేలం పాట కార్యక్రమంలో మతసామారస్యం మరోసారి వెలువిరిసి సెట్టిపాలెం గ్రామానికి చెందిన షేక్ సలీం అనే ముస్లిం యువకుడు లడ్డువేలం పాటలో పాల్గొని 29వేల 900 రూపాయలకు వినాయకుని లడ్డును వేలంలో దక్కించుకున్నాడు. కులముతాల కుచ్చులాటలో నలిగిపోతున్న నేటి సమాజాన్ని నిద్ర లేపే విధంగా కుల మతాలకు అతీతంగా హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినాయకచవితిఉత్సవాలలోముఖ్య మైన లడ్డు వేలంలో ముస్లిం వ్యక్తి పాల్గొని లడ్డూను దక్కించుకోవడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు అభినందనలు తెలిపారు. వేలంలో వినాయక లడ్డు దక్కించుకున్న సలీం ను చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ శెట్టిపాలెం సభ్యులు మండపం నుండి అతని ఇంటి వరకు ఆనందోత్సవాల నడుమ అంగరంగ వైభవంగా తీసుకొని వెళ్లారు.





### ట్రైం స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**హాలియా సెప్టెంబర్ 4 జనంసాక్షి**

హ లియా మున్సిపాలిటీ పరిధిలోని ట్రైం పాఠశాలలో గురువారం నాడు ఉపాధ్యాయులకు అంకితమైన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మంద నరేందర్ రెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ. భారతదేశ గొప్ప విద్యావేత్త. తత్వవేత్త మరియు మానత మానవ వాది అయిన అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ జయంతిని పురస్కరించుకొని. ప్రతి సంవత్సరం ఈరోజు ఉపాధ్యాయ సేవలకు గౌరవం తెలిపే విధంగా వేడుకలను నిర్వహించా మని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు నాటకాలు నృత్యాలు చేసి గురువుల పట్ల తమ కృతజ్ఞతలు వ్యక్తపరిచారు అనంతరం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మునుగోడు పెద్ద బడికి కంప్యూటర్,ప్రింటర్, స్కానర్ బహుకరణ

**తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పితృమూర్తి జ్ఞాపకార్థం**



**మునుగోడు సెప్టెంబర్ 04 (జనం సాక్షి):** మునుగోడు మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ పితృ మూర్తి స్వర్గీయ గాదరి మారయ్య రిటైర్డ్ పిఇటీ జ్ఞాపకార్థం సుమారు లక్ష రూపాయల విలువగల కంప్యూటర్,స్కానర్, మరియు ప్రింటర్ లను ప్రధానోపాధ్యాయులు కె బాల ప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమానికి మారయ్య సతీమణి సుజాత, కుమారుడు కిరణ్ కుమార్,గోలి చెన్నకేశవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సుజాత మాట్లాడుతూ పాఠశాలకు బహుకరించిన కంప్యూటర్ స్కానర్, ప్రింటర్లను ఉపయోగించి విద్యార్థులకు అవసరమైన అభ్యసన సామాగ్రిని అందజేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని, ఉపాధ్యాయులను కోరారు. చెన్నకేశవులు మాట్లాడుతూ తాను ఈ పాఠశాల పూర్వ విద్యార్థిననీ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు అందరు కృషి చేయాలని కోరుతూ తను విద్యార్థిగా ఉన్న నాటి పాఠశాల స్మృతులను గుర్తు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్ కంప్యూటర్ ప్రింటర్,స్కానర్ లను బహుకరించిన గాదరి కిషోర్ కుమార్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. సత్తిరెడ్డి,వెంకటేశ్వర్లు,విద్యాసాగర్,చంద్రం, కుడ్తాల. రత్నయ్య,వెంకట రెడ్డి,రాజేశ్వర్,అన్నపరెడ్డి, బాబురావు,సత్తయ్య సబిత,సదాలక్ష్మీ,గీత,వాణి తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపురంలో ఘనంగా గణనాథుడు శోభా యాత్ర..

**కోదాడ, సెప్టెంబర్ 4( జనం సాక్షి):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని బీసీ కాలనీలో గణపతి నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం గణపతి శోభాయాత్ర కార్యక్రమాన్ని కోలాటాలతో డిజె చప్పుళ్ల, నడుమ నృత్యాలు చేస్తూ ఘనంగా గణపతికి వీడ్కోలు పలికారు. నవరాత్రులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించామని, ప్రతి ఏడాది కులమతాలకు అతీతంగా పండుగ నిర్వహిస్తామని పేర్కొన్నారు. గణనాథుడు విగ్రహాన్ని అందించిన శీలం నాగేంద్రబాబు దంపతులకు, అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేసిన కంటు లాజర్ దంపతులకు కాలనీ ప్రజలు అభినందన తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలను నిర్వహించాలని, హిందూ సాంప్రదాయ పద్ధతులను కొనసాగించాలని కోరారు. ఈ శోభాయాత్రలో కాలనీ మహిళలు ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని 7వ తారీకు రాత్రి 8గంటలకు ఈద్ మీలాద్ ఉన్ నబీ బహిరంగ సభ



మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని ఈనెల 7 ఆదివారం రోజున రాత్రి 8 గంటలకు ఈద్ మిలాద్ ఉన్ నబీ బహిరంగ సభ కార్యక్రమం. అదేవిధంగా 8న సోమవారం రోజున ఉదయం 9 గంటలకు మిలాద్ ఉన్నబి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జలీల్ పుర మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం రోజున రాత్రి 8 గంటలకు జలీల్ పుర మస్జీద్ ఆవరణలో మిలాద్ ఉన్ నబి బహిరంగ సభ కార్యక్రమం లో మత పెద్దల ధార్మిక ప్రసంగాలు ఉంటాయని అదేవిధంగా సోమవారం రోజున ఉదయం 9 గంటలకు స్థానిక జలీల్ పుర మజీద్ నుండి మిలాద్-ఉన్న నబి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని వారు తెలిపారు . మిలాద్ ఉన్ నబి సభా కార్యక్రమం మరియు ర్యాలీలో భువనగిరి పట్టణ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# డాక్టర్ జె చిన్న బాబుకు రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు



**రామన్నపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** రామన్నపేట డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ జె.చిన్న బాబుకు రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రాహత్ ఖానమ్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ జె చిన్న బాబుకు రాష్ట్రస్థాయి పురస్కారం రావడం ఎంతో హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. కుటుంబ నేపథ్యం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వీపనగండ్ల మండలం బెక్కెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు లక్ష్మీ దేవమ్మ ల ఆఖరి సంతానంగా చిన్నబాబు జన్మించారు. విద్యాభ్యాసం తన గ్రామం బెక్కెం గ్రామంలో ప్రాథమిక విద్య ఒకటి నుండి ఏడవ తరగతి వరకు పూర్తిచేసి , వనపర్తి లో సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ ఎనిమిదవ తరగతి నుండి డిగ్రీ వరకు వనపర్తి లో చదివారు. టీచర్ ట్రైనింగ్ కోర్స్ ని మహబూబ్ నగర్ లో పూర్తి చేశారు. భౌతిక శాస్త్రంలో పీజీ, పీహెచ్డీని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో పూర్తి చేశారు. ఉద్యోగ ప్రస్థానం డీఎస్సీ 2001లో ఎస్జీటీ ఉద్యోగాన్ని సంపాదించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్జాలలో ప్రప్రతమంగా ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత నిర్వహించిన డీఎస్సీ 2003 లో స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రం లో ఉద్యోగం సంపాదించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంగడి రాయచూరు లో పనిచేశారు. అక్కడి నుండి బదిలీపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమందడిలో మూడు సంవత్సరాలు పని చేశారు. తర్వాత జూనియర్ లెక్చరర్ పరీక్షలో విజయం సాధించి ఖిల్లా ఘనపూర్ జూనియర్ కళాశాలలో 2012 సెప్టెంబర్ లో చేరారు. ఏపీపీఎస్సీ నిర్వహించిన డిగ్రీ లెక్చరర్ పోటీ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి గవర్నమెంట్ సిటీ కళాశాల నయాపుల్ 2013 జనవరి 1 నుంచి 2018 జూన్ వరకు పనిచేశారు. తర్వాత వివేకానంద గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యానగర్ లో ఆరు సంవత్సరాలు పనిచేసే ఇటీవల రామన్నపేట డిగ్రీ కళాశాలకు బదిలీపై వచ్చారు. గవర్నమెంట్ సిటీ కళాశాలలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా అతి చిన్న వయసులో బాధ్యతలు నిర్వహించారు. సిటీ కళాశాలకు ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్గా పని చేశారు. వివేకానంద డిగ్రీ కళాశాలలో అకాడమిక్ కోఆర్డినేటర్ గా , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా, అంబేద్కర్ స్టడీ సెంటర్ కు కోఆర్డినేటర్ గా ఆరు సంవత్సరాలు నిర్విరామంగా కొనసాగారు. పరిశోధనలో భాగంగా సిటీ కళాశాలలో మైనర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ చేపట్టి గ్లాస్ మెటీరియల్స్ పై రీసెర్చ్ ల్యాబ్ ను స్థాపించారు. ఇందులో విద్యార్థుల ప్రాజెక్టులకు మార్గదర్శకత్వం వహించి రాష్ట్రస్థాయిలో ప్రదర్శింపజేశారు. ఇతని పరిశోధనలు జాతీయ అంతర్జాతీయ జర్నలలో ప్రచురితమయ్యాయి. తెలుగు అకాడమీ లో డిగ్రీ స్థాయిలో అనేక పాఠ్యపుస్తకాలను రచించారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ సిలబస్ రూపకల్పనలో కమిటీ మెంబర్ గా ఉన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా నాసిక్ లో జరిగిన 2004 యువజన ఉత్సవాలకు తెలంగాణ నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కంటింజెంట్ లీడర్ గా వ్యవహరించారు. లియో క్లబ్ కోఆర్డినేటర్ గా అనేక సామాజిక కార్య క్రమాలను నిర్వహించారు. రక్తదాన శిబిరాలను ప్రత్యేక ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలలో సిపిఆర్ పై శిక్షణ కార్య క్రమాలను ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కార్యక్రమా లను, పచ్చదనం పరిశుభ్రత ఆవశ్యకతను ఆరోగ్యం పట్ల జాగ్రత్త పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయి

## మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**రామన్నపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** గ్రామ ప్రజలు ఒకే కుటుంబం లాగా ఐక్యతతో గణపతి నవరాత్రి ఉత్సవాలతో పాటు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం వల్ల గ్రామంలో సానుకూల వాతావరణం తీసుకొచ్చి, ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయని మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామం 6వ వార్డ్ లో తంగళ్ళగడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మాజీ సర్పంచ్ పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగించుకొని నిమజ్జనాన్ని జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళగడ్డ యూత్ సభ్యులు, పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి ,ఈడెం శ్రీనివాస్, పాశం సతీష్ రెడ్డి, భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రకృతిని మనం రక్షిస్తే, అది మనల్ని కాపాడుతుంది



**చౌటుప్పల్, సెప్టెంబర్ 03 : (జనం సాక్షి):** ప్రకృతిని మనం రక్షిస్తే, అది మనల్ని కాపాడుతుందని సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ నారాయణరావు, అన్నారు. పట్టణ కేంద్రంలోని 20వ వార్డు ప్రైమరీ స్కూల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్సులు, వాటర్ టాక్స్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి , మున్సిపల్ మేనేజర్ అంజయ్య, ఎస్ఐ హనుమాన్ ప్రసాద్, ఇ.ఇ. రేణుకుమార్, జవాన్ నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లంబాడ జాతిని అవమానిస్తే సహించేది లేదు

### బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు లాలు నాయక్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మాజీ ఎంపి సోయం బాబురావును వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు రమావత్ లాలూ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య రిజర్వేషన్ చిచ్చులు పెట్టి వారి మధ్య తగాధాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు కుట్రలు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. బంజారా జాతికి ఎంతో చరిత్ర ఉందని లంబాడీలకు రిజర్వేషన్ ఇచ్చిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీజీ, కాంగ్రెస్ పార్టీని అవమానించే విధంగా వారు సుప్రీంకోర్టులో బంజారాలను తొలగించాలని కుట్రలు చేస్తూ కేసు వేయడం అనేది కాంగ్రెస్ పార్టీకే అవమానమని ఇటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లంబాడా జాతితో కలిసి వారి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# సెప్టెంబర్ 8న కలెక్టరెట్ల ముందు చేయూత పెన్షన్ దారుల మహా ధర్నా



**భువనగిరి, సెప్టెంబర్ 4(జనం సాక్షి)** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని ఎస్ వి హాల్ లో ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్ పి మరియు వి హెచ్ పి ఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి 21 నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్లు పెంచకుండా వికలాంగులను వృద్ధులను వితంతులను మోసం చేస్తుందని అలాగే కండరాల క్షీణతతో బాధపడుతున్న వారిని కూడా మోసం చేస్తుందని అన్నారు. వృద్ధులకు సంబంధించి రెండువేల పెన్షన్ 4000 పెంచాలని అలాగే వికలాంగుల పెన్షన్లు 4000 నుండి 6000 పెంచాలని కండరాల క్షీణతతో బాధపడుతున్న వారి పెన్షన్లు 15000 పెంచాలని డిమాండ్తో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 8న కలెక్టరేట్ల ముందు మహాధర్నా నిర్వహించడం జరుగుతుంది. కావున జిల్లాలో ఉన్నటువంటి వికలాంగులు వృద్ధులు వితంతులు పెన్షన్దారులు అందరు కూడా భారీ సంఖ్యలో పాల్గొని ఈ మహాధర్నను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ జాతీయ కార్యదర్శి, జిల్లా కో ఇన్చార్జి, దుప్పల్లి అనిల్ కుమార్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కో ఇన్చార్జి నల్ల చంద్ర స్వామి మాది జిల్లా అధ్యక్షులు,బర్రె శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకులు, వీరన్న మాదిగ, సింగారపు రమేష్ మాదిగ,జిల్లా నాయకులు సందెల శ్రీనివాస్ మాదిగ, సీనియర్ నాయకులు,దుబ్బ దానయ్య ,బోయ లింగస్వామి మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శికోట ఉపేందర్ మాదిగ,బొడ్డు శరవణ మాదిగ, యాదగిరి కర్ణాకర్ ధనంజయ గౌడ్ సూరజ్ నరేష్తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ఐక్యతకు ప్రతీకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పండుగలు పరస్పర సహకారానికి ఒక వేదికగా నిలుస్తూ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డు విద్యానగర్ లోని వాసవి కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల 11వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన గణనాథుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.గత తొమ్మిది రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం అన్నారు.సకల విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని అన్నారు.గణపతి నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లపాటి రమేష్, కందిమల్ల శంకర్, హరి ప్రసాద్, నవీన్, యాదగిరి, గోవిందరావు, మార్కండేయ, ప్రశాంత్, బుద్దేష్, సత్యనారాయణ, వెంకన్న, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగికి మీ సేవ కేంద్రం ఎలా..?

### ◆తహసిల్దార్ కి ఫిర్యాదు అందజేసిన స్థానికులు ◆నిరుద్యోగులకు మీసేవ కేటాయించాలి: స్థానికులు




**చింతపల్లి, సెప్టెంబర్ 04(జనం సాక్షి)** చింతపల్లి మండల కేంద్రంలోని మీసేవ కేంద్రం ప్రభుత్వ ఉద్యోగి పేరు మీద ఉన్నందున అట్టి మీసేవ కేంద్రం రద్దు పరిచి గ్రామంలో ఉన్న నిరుద్యోగులలో ఒకరికి కేటాయించాలని గురువారం గ్రామస్తులు తహసిల్దార్ కివినతిపత్రం అందజేశారు. 3 సం క్రితం ప్రభుత్వ ఉద్యోగం కోర్ట్ నందు జూనియర్ సహాయకులుగా ఉద్యోగం వచ్చినది. అయినప్పటికి అట్టి మీసేవ కేంద్రాన్ని తన పేరు మీద ఉంచుకొని వేరే వ్యక్తులతో పని చేపించుకుంటూ ఉన్నాడు. ప్రభుత్వ ఉద్యోగం కోర్ట్ నందు జూనియర్ సహాయకులుగా వచ్చినప్పటికి మీసేవ కేంద్రాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా, దురుద్దేశముతో తానే వేరే వ్యక్తులతో నడిపించుకుంటున్నాడని, వారి పేరు మీద ఉన్న మీసేవ కేంద్రాన్ని రద్దు పరిచి ప్రస్తుతం గ్రామంలో ఉన్నటువంటి నిరుద్యోగులు, వికలాంగుల,నిరుద్యోగులు అర్హత ఉన్న ఎవరో ఒక్కరికి ఆ మీసేవ కేంద్రాన్ని నడిపించుటకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నరేష్, సోమరాజు ప్రదీప్, బొడ్డు మహేష్, గజ్జె అభినవ్, కుందేళ్ళ శ్రీశైలం, కడారి కృష్ణ, కంచుకట్ల వినోద్, వెన్నం బాలకృష్ణ, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కబడ్డీ క్రీడాకారుడి చరిత్రే అర్జున్ చక్రవర్తి చిత్రం

## సూర్యాపేట జిల్లా డైరెక్టర్ నిర్మించిన.. అర్జున్ చక్రవర్తి చిత్రం తొలి ప్రదర్శన

## సూర్యాపేటలో అర్జున్ చక్రవర్తి చిత్ర యూనిట్ సందడి





సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
నల్లగొండ జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు అర్జున్ చక్రవర్తి చరిత్రను ఆధారంగా చేసుకొని సూర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగొండ గ్రామానికి చెందిన డైరెక్టర్ చామకూరి విక్రంత్ రుద్ర నిర్మించిన అర్జున్ చక్రవర్తి చిత్రం గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల మల్టీప్లెక్స్ లో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సినిమా ప్రదర్శన ముగిసిన అనంతరం చిత్ర డైరెక్టర్ చామకూరి విక్రాంత్ రుద్ర థియేటర్ కు వచ్చి అభిమానులతో తన అనుభవాలు పంచుకొని సినిమాపై అభిమానుల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. తాను ఈ చిత్రం తీసేందుకు 9 సంవత్సరాలు కష్టపడ్డానని, ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నేడు ఈ చిత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ చిత్రం డైరెక్టర్ గా తనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని అన్నారు. ఇప్పటికే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 250 థియేటర్లలో ప్రదర్శించబడుతున్న చిత్రానికి ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. సూర్యాపేట జిల్లాకు చెందిన వాడిగా మొదటగా సూర్యాపేట నుంచే సినిమా విశేషాలు తెలుసుకునేందుకు వచ్చానని చెప్పారు. ఈ చిత్రంలో హీరోగా విజయరామరాజు, హీరోయిన్ గా సిజారోస్ నటించారని, శ్రీనిగవ్వల లిరిక్స్ అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ తమ జిల్లాకు చెందిన డైరెక్టర్ విక్రాంత్ రుద్ర 2015లో ఐటి ఉద్యోగం 15లక్షల ప్యాకేజీ వదిలేసుకొని ఇంత మంచి చిత్రం తీయడం ఆనందంగా ఉందన్నారు. సినిమా ఆద్యాంతం ఎంతో ఆసక్తికరంగా కబడ్డీ క్రీడా నేపథ్యంలో సాగిన సినిమా ఏక్కడ ఎంత మాత్రం బోర్ కొట్టలేదన్నారు. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకాదరణ పొందుతుందన్నారు ఓ కబడ్డీ క్రీడాకారున్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు చేసిన విక్రాంత్ రుద్ర చేసిన ప్రయత్నం అద్భుతమన్నారు. అనంతరం థీయేటర్ వద్ద అభిమానులు టపాసులు పేల్చి కేక్ కట్ చేసి సినిమా విజయ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర తల్లిదండ్రులు చామకూరి ఉప్పయ్య సీతమ్మ, సోదరుడు నరేష్, జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాంపాటి రాధాకృష్ణ, రిటైర్డ్ టీచర్ ఖమ్మంపాటి యాదగిరి, చిత్ర యూనిట్, అభిమానులు పాల్గొన్నారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై గోపికృష్ణ ,డాక్టర్ రవికుమార్ లావణ్య



పెన్ పహాడ్, సెప్టెంబర్ 04 (జనం సాక్షి) :
గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో హనుమాన్ నగర్ లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో గురువారం సూర్యాపేటకు చెందిన మల్టీస్పెషల్టి హాస్పిటల్ డాక్టర్ రవికుమార్, డాక్టర్ లావణ్య దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయగా స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, దాసరి యాదగిరి, దాసరి మట్టయ్య, అక్కినేపల్లి అంజయ్య, మెరిగ రామకృష్ణ, మధుసూదన్, ధనలక్ష్మి, చరణ్, రవి, విజయ, వెంకన్న , సైదులు తదితరులు పాల్గొన్నారు.



## బోధనాభ్యసన మేళా ద్వారా ప్రాథమిక స్థాయిలో బోధన సులభతరం

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
బోధనాభ్యసన మేళా ద్వారా ప్రాథమిక స్థాయిలో బోధించడం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో గల రాయినిగూడెం వద్ద వికాస్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ లో 1 నుండి 5 తరగతుల వరకు ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా స్థాయి బోధనాభ్యసన ప్రదర్శన ను జిల్లా కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ఇలాంటి ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషకర విషయమని అన్నారు. ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన 213 స్టాల్స్ ను సందర్శించి, ప్రతి స్టాల్ లో ప్రదర్శించిన బోధన పరికరాల ను గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకన్నారు. సంబంధిత ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించి ఇవి తరగతి గదిలో విద్యార్థులకు అందుబాటులో ఉంచి అభ్యాసన ఫలితాలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ అభినందించి ప్రోత్సాహించారు. ఈ అభ్యాసన ప్రదర్శనలో 8 ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పోటీలు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ అశోక్, కోఆర్డినేటర్ జనార్ధన్, ఎంఈఓలు సక్రునాయక్, రవి, లింగయ్య, షరీఫ్, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ నందు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద తొమ్మిదవ రోజు జరిగిన పూజా కార్యక్రమంలో పలువురు వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు. తొమ్మిది రోజులు వినాయక స్వామి వద్ద పూజలు అందుకున్న శివలింగ ఆకృతిలో ఉన్నటువంటి 25 కేజీల లడ్డును వేలంపాట వేయగా మార్కెట్ కు చెందిన వ్యాపారి కమిటీ సభ్యులు బండారు నర్సిరెడ్డి 27116 రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనగాని రాంబాబు గౌడ్, మద్ది శ్రీనివాస్,సాజిద్, కమిటీ సభ్యులు బూడిద శ్రీశైలం, బజ్జూరి శ్రీనివాస్, శివ, నాగేశ్వరరావు, సంతోష్, నాగరాజు, సురేష్ ,వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, అయ్యప్ప, శ్రీనివాసు, శ్రవణ్,మాడుగుల రుక్మాధర్, మాడుగుల సోనాచందర్, మాడుగుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మునుగోడు సెప్టెంబర్04(జనం సాక్షి):**
మునుగోడు మండల కేంద్రం ఒకటో వార్డు గాంధీనగర్ బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9వ రోజు గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా చేసి తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు సహాయ సహకారాలు అందించి గణనాథుని కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మూలమ్మ దుబ్బ రవి వర్మ,బొల్లేం నరసింహ, దుబ్బ రాజశేఖర్,పందుల రాజేష్,పందుల శ్రీను,పందుల తిరుపతి, మారేపల్లి రాకేష్,పోలే అరుణ్,గడ్డం లింగస్వామి, మారేపల్లి నవీన్,కురుమతి సందీప్, తదితరులు పాల్గొన్నారు.